ప్రజాశక్తి

బుధవారం 13 ఆగస్టు 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

పిఎసిఎస్‌ల వద్ద రైతులు క్యూ

- బందోబస్తు మధ్య యూరియా పంపిణీ
- అరకొరగా ఇస్తున్నారని రైతుల ఆగ్రహం



ముదునూరులో..

ప్రభుత్వం అరకొరగా సరఫరా చేస్తున్న యూనియా కోసం రైతులు పలు అవస్థలు పడుతున్నారు. పిఎసిఎస్‌ల వద్ద పడిగాపులు పడుతున్నారు. మంగళవారం కృష్ణాజిల్లా నార్త్ వల్లూరు పిఎసిఎస్ గోడౌన్ వద్ద ఉదయం 6 గంటల నుండి రైతులు క్యూ కట్టారు. సిబ్బంది 9 గంటలకు వచ్చి తాళాలుతీసే సమయానికి వందలాది మంది రైతులు ఎగబడ్డారు. సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అనంతరం నలుగురు పోలీసులు గోడౌన్ షటర్ మూసి యూరియా పంపిణీ నిలుపుదల చేశారు. అలాగే మోపిదేవి మండలం పెదప్రోలు పిఎసిఎస్‌కు రైతులు భారీగా రావడంతో పోలీసు బందోబస్తు పెట్టి పంపిణీ చేశారు. ఉయ్యూరు మండలం ముదునూరులో రైతులు ఆందోళనకు దిగారు. యూరియా అందని వారి పేర్లు నమోదు చేసుకుని తర్వాత పంపిణీ చేస్తామని చెప్పి రైతులను సముదాయించారు.

(వార్తలు 3వ పేజీలో)



గీతాంజలి శర్మకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, నాయకులు శర్మ, సుబ్రహ్మణ్యం

కొరతను తీర్చండి

ఇన్చార్జి కలెక్టర్‌కు సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలని సిపిఎం కష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యాన ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు మంగళవారం వినతి పత్రం అందించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, నాయకులు కొడాలి శర్మ, బూర సుబ్రమణ్యం మచిలీపట్నంలోని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఛాంబర్లో ఆమెను కలిసి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అవసరాలకు అనుగుణంగా యూరియా అందకపోవడంతో రైతులు, కౌలు రైతులు తీవ్ర(మిగతా 2లో)

భారీ వర్షాలు

- మరో రెండురోజులు వానలు, ఈదురుగాలులు
- సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశం
- బ్యారేజి వద్ద వరద హెచ్చరిక
- నేడు ఐదు లక్షల క్యూసెక్కులు వచ్చే అవకాశం





ప్రజాశక్తి - విజయవాడ : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మంగళవారం రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షాలు పడుతున్నాయి. మరో రెండు మూడు రోజులు వర్షాలు కొనసాగుతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు ప్రకటించారు. గంటకు 40 -50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. శనివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బ్యారేజికి వరద ఉధృతి

భారీ వర్షాలతోపాటు ఎగువ ప్రాజెక్టుల నుండి కష్ణానదికి వరద నీరు పోటెత్తే అవకాశం ఉండటంతో ప్రకాశం బ్యారేజీకి రెండు లక్షల నుండి ఐదు లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ప్రకటించారు. ఈ నేపథ్యంలో బ్యారేజి ఎగువ, దిగువ ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆర్‌డిఒలతోపాటు ఇరిగేషన్, రెవెన్యూ, వీఎంసీ తదితర విభాగాల అధికారులతో మంగళవారం రాత్రి కలెక్టర్ లక్ష్మీశ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తి క్రమేణా 4-5 లక్షల క్యూసెక్కులకు కూడా చేరుకునే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా నదీ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నదివైపు వెళ్లకుండా హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పిల్లల్ని, పశువులను నదివైపు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా చూడాలన్నారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద పరిస్థితి నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను క్రియాశీలం చేయాలని, అన్ని సౌకర్యాలతో పునరావాస శిబిరాలను కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

15న ఉచిత బస్సులకు సిఎం ప్రారంభోత్సవం

ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు


ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ప్రాంగణంలోని సిటీ టెర్మినల్ ప్రాంతంలో ఈనెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఇందుకు ఎపిఎస్‌ఆర్‌టిసి (మిగతా 2లో)



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్ఎం ఎం.వై.దానం

నలుగురికి నామినేటెడ్ పదవులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడ, నందిగామ : నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 31 పదవులకు జాబితా విడుదల చేసింది. వీటిలో ఆరు ఒసి, బిసి 17, ఎస్‌సి 4, ఎస్‌టి 1, మైనారిటీ 2 పదవులు ఇచ్చింది. ఈ జాబితాలో ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన నలుగురికి నామినేటెడ్ పదవులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు పదవి నందిగామకు చెందిన పోతుల బాలకోటయ్య (ఎస్‌సి-బహుజన జెఎసి), ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ పదవిని విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మరుపిళ్ల తిరుమలేశ్వరరావు (టిడిపి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష/దూదేకుల కార్పొరేషన్ పదవి విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికే చెందిన నాగుల్ మీరా కాసునూరి (టిడిపి), ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ, అభివద్ధి కార్పొరేషన్ పదవి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన రామనారాయణ రావు ఎరుబోతు (టిడిపి)కి దక్కాయి.







నాగుల్ మీరా, బాలకోటయ్య, మరుపిళ్ల

అధికారిక వెబ్‌సైట్ అప్‌డేట్‌పై నిర్లక్ష్యం

- గందరగోళంలో ప్రజలు
- చివరిసారిగా 2019లో అప్‌డేట్
- ఎన్నో ఏళ్లుగా పాత అధికారులు, ప్రజాప్రతినిధుల పేర్లే దర్శనం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : సాధారణంగా జిల్లా పరిపాలన అధికారి పర్యవేక్షణలో కొనసాగే అధికారిక వెబ్‌సైట్‌లో సమగ్రమైన, వాస్తవ సమాచారం అందుబాటులో ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు భావిస్తారు. కానీ కృష్ణాజిల్లాలో మాత్రం ఇందుకు విరుద్ధంగా పరిస్థితి ఉంది. బదిలీ అయిన, ఉద్యోగ విరమణ చేసిన వారి పేర్లు, మరి ముఖ్యంగా అధికారం కోల్పోయిన మాజీ ప్రజాప్రతినిధులు పేర్లతోనే నేటికీ కృష్ణా జిల్లా అధికారిక వెబ్‌సైట్ దర్శనమిస్తోంది. అంటే కలెక్టరేట్ ఆవరణలో విధులు నిర్వహించే ఉద్యోగుల పనితీరు ఎంత బాధ్యతాయుతంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వాలు మారాయి, ప్రజా ప్రతినిధులు మారారు, అధికారులూ మారారు. కానీ ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో మార్పులు మాత్రం జరగలేదు. కష్ణా జిల్లా అధికారిక వెబ్‌సైట్ (krishna.ap.gov.in) నిర్వహణపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఆరేళ్లుగా వెబ్‌సైట్‌లో సమగ్రంగా అప్డేట్‌లు లేకుండానే సైట్ నిర్వహిస్తున్నారు. చివరిసారిగా 2024 జూలై 31న అప్డేట్ చేసినట్లు కనిపించినా, అందులో సమాచారం మాత్రం 2019 నాటిది కావటం విస్మయానికి గురిచేస్తోంది.

ప్రెస్ రిలీజ్ పేజీలోనూ మాజీ మంత్రుల ఫొటోలే...

ప్రెస్ రిలీజ్ విభాగంలో ఇప్పటికీ మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య ఫొటోలు దర్శనమిస్తున్నాయి. అలాగే పలు ప్రభుత్వ శాఖల పేజీల్లో గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్న అధికారుల వివరాలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు విస్తు పోతున్నారు.

జిల్లా అధికారులు మారినా....

ప్రస్తుతం జిల్లా విద్యా శాఖాధికారిగా పీవీజే రామారావు(మిగతా 2లో)

కొరతను తీర్చండి

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పడుతున్నారని ఆమెకు వివరించారు. వరి పంట దుబ్బు చేసే దశలో యూరియా అవసరం ఉంటుందని, ఈ నేపథ్యంలో అవసరానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా యూరియా సరఫరా చేయడంలేదని పేర్కొన్నారు. జిల్లాలోని ఉంగుటూరు, గుడ్లవల్లేరు, ఉయ్యూరు, మచిలీపట్నం, బంటుమిల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పిఎసిఎస్) ల యూరియా కోసం రైతులు క్యూలో గంటల తరబడి వేచి ఉన్నా అందకపోవడంతో ఆందోళనలకు దిగారని తెలిపారు. పాస్ పుస్తకాలు, కౌలు గుర్తింపు కార్డులు కావాలని, ఎకరానికి 22.50 కిలోలు మాత్రమే ఇస్తామని షరతులు విధించడం దుర్మార్గమని పేర్కొన్నారు. జిల్లాలో 70 నుండి 80 శాతం భూములను కౌలుదారులు సాగు చేస్తున్నా అతి కొద్ది మందికే కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చారని వివరించారు. అధికారుల షరతులతో గుర్తింపు కార్డుల్లేని కౌలుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు కూడా ప్రైవేటు షాపుల నుండి అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. యూరియా కొరతను ఆసరాగా తీసుకొని అనేక చోట్ల ప్రైవేటు ఎరువుల వ్యాపారులు దానిని బ్లాక్ చేస్తూ అధిక ధరలకు అమ్ముకుంటున్నారని తెలిపారు. యూరియాతో ఇతర ఎరువులను కూడా కొనాలని వత్తిడి చేస్తున్నారని ఇన్చార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కోడూరులో అధికారులు జరిపిన తనిఖీల్లో లక్షలాది రూపాయల విలువైన యూరియా, ఇతర ఎరువుల అక్రమ నిల్వలు బయటపడ్డాయని గుర్తు చేశారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతుల అవసరాల కనుగుణంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అధికారిక వెబ్‌సైట్ అప్‌డేట్‌పై నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ ఇప్పటికీ అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రం వేరే జిల్లాకు బదిలి అయ్యి అక్కడే ఉద్యోగ విరమణ కూడా చేసిన రాజ్యలక్ష్మీ పేరే కనిపిస్తోంది. అలాగే జిల్లా గ్రామీణాభివద్ధి శాఖలో ఎం.శ్రీనివాసరావు బదిలి అయ్యి సుమారు నాలుగేళ్లవుతుంది. ఇప్పటికీ ఆయనే పేరే పీడీగా ఉంది. ప్రస్తుతం పీడీగా వై.హర హరనాథ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి ఏడెనిమిదేళ్ల క్రితం బదిలీ అయ్యారు. ఆయన పేరే నేటికీ బెబ్‌సైట్‌లో కనిపిస్తోంది. అలాగే రహదారులు భవనాల శాఖ ఇఇ బదిలీ అయ్యారు. ఇలా అనేక శాఖల అధికారులు లేకపోయినా వెబ్‌సైట్‌లో మాత్రం వారే అధికారులుగా కొనసాగుతున్నారు. ఈ ఒక్క వెబ్‌పేజీ మాత్రమే కాదు అన్ని శాఖల వెబ్‌పేజీలు పాత డేటాతో దర్శనమిస్తున్నాయి. జిల్లా కలక్టరేట్ కార్యాలయ అధికారులే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే వెబ్‌సైట్‌ను నవీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కలెక్టర్ దృష్టి సారించాలని కోరుతున్నారు.

15న ఉచిత బస్సులకు సిఎం ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు బస్టాండ్‌తోపాటు దాని పరిసర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ఆర్‌టిసి అధికారులకు పలు సూచనలు చేశారు. బస్టాండ్ ప్రాంగణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి (ఆర్‌ఎం) ఎం.వై.దానం, పిఎన్ బస్‌స్టేషన్ డిప్యూటీ సిటిఎం, ఇతర ఆర్‌టిసి అధికారులు బస్‌స్టేషన్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సిటీ టెర్మినల్ ప్రాంగణంలో వేదిక ఏర్పాటు చేస్తున్నారు. సుమారు మూడు వేల మంది మహిళలు పాల్గొంటారు. ఉచిత బస్సు పథకం కింద సుమారు 20 బస్సులను సిఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP NO 2312 OF 2025

1.K.Manjula
2. V.S.Prabhakar ...Petitioner

VS

1. NAP Logistics ...Ist Respondent
2. SBI General Insurance, Co, Ltd ...2nd Respondent

TO
NAP Logistics, No.7-119, Opposite to APSRTC Bus Stand Kanchikacherla, Krishna District, Andhrapradesh-521180 ... 1st Respondent

Take notice that the above case is posted to 15.09.2025 at 10.30am before the Hon'ble Vth Judge Of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.

Sd L.MOHAN RAO
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner

BEFORE THE HON'BLE II SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S. No. 800 OF 2022

Between;-
Pulimamidi Varrae Peer Kumar ...Plaintiff
AND
M/s Radha Krishna Automobiles Pvt Ltd, & others ...Defendants

To,
Defendant No 2. M.V.Srinivas S/o Not known to Complainant, Managing Director and C.E.O.of M/s Radha Krishna Automobiles Pvt Ltd, Aged about Major: Occ: Business, R/o 5 -110, Beside A.P Seeds Corporation, Prasadampadu, National Highway No.5, Vijayawada, Krishna District, Andhra Pradesh-521108.

Please take notice that the above suit filed in O.S.No. 800 Of 2022 before this Hon'bleII Senior Civil Judge, City Civil Court, Hyderabad for recovery of money against Defendant No. 2and others. If any Objections/Claims from above parties may present before the above said Hon'bleCourt on.09-09-2025 at 10.30 A.M. through an advocate or personal presence . If no claim is filed before the Hon'ble Court the matter will be decided as per law.

(BY Order Of the Court)
B.NARASIMHULU,
ADVOCATE
H.No.7-1-307/13/10/B, Subash Nagar, Sanathnagar, Hyderabad.
Cell.9399915369

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీం పట్నం నికి చెందిన నంబూరు నాగమల్లేశ్వరరావు గారి వారి స్వార్జితపు సొమ్ముతో 9.12.1998 న తాళ్లపల్లి :రామదాసు గారి కుమారుడు తాళ్లపల్లి :సుబ్బారావు గారి వద్ద నుండి క్రయం పొంది ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ వారి ఆఫీసులో 1 వ పుస్తకం దాఖలు నెంబర్ 3296/98 గా రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు రిత్య ఇబ్రహీంపట్నం గ్రామ సర్వేనెంబర్ 238/ఏ లో గల దాఖల చ. గ.121.7 లు ఆస్తి నా తండ్రి గారికి సంక్రమించి ఉన్నది. అప్పటినుండి మా తండ్రి గారి స్వాధీనంలో ఉన్న స్థిరాస్తికి సంబంధించిన లింకు దస్తావేజు నెంబర్ 699/1994 లో గల లింకు దస్తావేజు ఇబ్రహీంపట్నం గ్రామ సెంటర్ కు వెళ్లి జిరాక్స్ తీసుకుని వచ్చే దారిలో ఒరిజినల్ లింక్ దస్తావేజులు పోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ నెంబర్ కు సంప్రదించగలరు

నంబూరి: రవికుమార్ S/o నాగమల్లేశ్వరరావు,
డోర్ నెంబర్ 2-13/4, ఇబ్రహీంపట్నం ఏ కాలనీ సెంటర్, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్,
పిన్‌కోడ్ 521456. ఫోన్: 8019119531

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు లో
E. P. No. 31/2024 in O. S. No. 69/2013

Between:
అర్జా రాధాకృష్ణమూర్తి .... డిక్రీహెూల్డర్
మరియు
వేమ వరపు శ్రీనివాసరావు ... జడ్జిమెంటు డెటార్

టు -: జడ్జి మెంటు డేటార్:
వేమవరపు శ్రీనివాసరావు, S/o.(లేటు) మాధవరావు, R/o.Door No. 23-209-2, బచ్చుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా

పై నెంబరు E. P.లో జడ్జిమెంటు డేటారు అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 21.08.2025నకు వాయిదా అయి యున్నది కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30ని. లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కొనగలరు. లేనియెడల మీకు పరోక్షముగా తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:21.08.2025

ఎస్.నగధర్‌నాథ్
ఎం.సురేష్ బాబు
డిక్రీ హెూల్డర్ తరపున అడ్వకేట్స్
మచిలీపట్నం

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 787/2023
AND
I.A.No : 1888/2023
IN
O.S.No : 787/2023

దిగదారి శ్రీనివాసులు .. పిటిషనర్ / వాది
వర్సస్
దేవరపల్లి వెంకటసుబ్బయ్య వగైరాలు .. రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To
2వ రెస్పాండెంట్/ ప్రతివాది చిరునామా
యన్నం నరసింహారావు తండ్రి యల్లమంద అలియాస్ గణపతి, హిందూ, ప్రైవేటు ఉద్యోగి, వయస్సు సుమారు 42 సం.లు, కలగొట్ల గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్,

ప్రస్తుతం పనిచేయు ప్రదేశం:
నారాయణ జూనియర్ కాలేజీ, పడమట, బెంజ్ సర్కిల్ దగ్గర, ఈనాడు ఆఫీస్ ఎదురుగా, విజయవాడ పట్టణం, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటిషన్/దావా లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పైనెంబరు పిటిషన్/ దావా దాఖలు చేసినందున, సదరు పిటిషన్/దావా లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 28-08-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీపరోక్షమందు విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్,
గిద్దలూరు,ప్రకాశం జిల్లా.

BEFORE THE HON'BLE II SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A. No. 371 OF 2022
IN
O.S. No. 800 OF 2022

Between;-
Pulimamidi Varrae Peer Kumar ...Petitioner/Plaintiff
AND
M/s Radha Krishna Automobiles Pvt Ltd, & others ...Respondents/Defendants

To,
Respondent/Defendant No 2. M.V.Srinivas S/o Not known to Com -plainant, Managing Director and C.E.O.of M/s Radha Krishna Automobiles Pvt Ltd, Aged about Major: Occ: Business, R/o 5-110, Beside A.P Seeds Corporation, Prasadampadu, National Highway No.5, Vijayawada, Krishna District, Andhra Pradesh 521108.

Please take notice that the above suit, in I.A No. 371 of 2022 is filed in O.S.No. 800 Of 2022 before this Hon'ble II Senior Civil Judge, City Civil Court, Hyderabad for attachment of immovable property bearing All that property bearing Door No.7-2-A5, situated at Ward No.7, Block No.2, Sanath Nagar Main Road, Hyderabad-500018, with industrial sheds with plinth area of 1511 Sq. Mtrs or 16264 Sft and appurtenant land 3641 Sq. Mts or 4354 Sq. yds situated at Industrial estate, Industrial development area, Sy.59, Sanathnagar, Hyderabad and bounded by:North : 60 feet wide Road, South : Part of Plot No.A5, East : Part of Plot No.A5, West : 60 feet wide Road, against Respon dent/Defendant No. 2 and others. If any Objections/Claims from above parties may present before the above said Hon'ble Court on.09-09-2025 at 10.30 A.M. through an advocate or personal presence . If no claim is filed before the Hon'ble Court the matter will be decided as per law.

(BY Order Of the Court)
B.NARASIMHULU,
ADVOCATE
H.No.7-1-307/13/10/B, Subash Nagar, Sanathnagar, Hyderabad.
Cell.9399915369

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టు లో
S. C. O. P. No. 2/2025

Between :
1) కనుమూరి జైనబీ @ M.సూర్యామణి
2) మొహమ్మద్ సలీమ
3) కనుమూరి మస్తాన్ బీ .... పిటీషనర్స్

And

ది మేనేజర్ (మార్కెటింగ్) LIC Of India, డివిజనల్ ఆఫీస్, జీవన్ ప్రకాష్ బిల్డింగ్, కెన్నెడీరోడ్, మచిలీపట్నం ..... రెస్పాండెంట్స్

పై నెంబరు O.P. లో 1వ, 2వ, 3వ పిటీషనర్ల తల్లి గారైన కలిదిండి వరలక్ష్మి @ కనుమూరి వరలక్ష్మి w/o.(లేటు) నాగుల్ మీరాగారు వారి జీవితకాలంలోచేసిన LIC policy కి సదరు కలిదిండి వరలక్ష్మి @ కనుమూరి వరలక్ష్మి గారి మరణానంతరము వచ్చు డెత్ క్లయిముల మొత్తములను పొందుటకు గాను సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించవలసినదిగా కోరుచూ పై పిటీషన్ ను పిటీషనర్లు పైకోర్టులో దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటీషను పై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ది. 01.09.2025న ఉదయం గం. 10.30 ని. లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పరోక్షమున తదుపరి గ్రంధములు జరుపుదురని ఇందుమూలంగా తెలియజేయటమైనది. **షెడ్యూలు :** LIC Policy Sum assured relating to the deceased KALIDINDI VARA Lakshmi @ KANUMURI VARA LAKSHMI, W/o. (Late) Kanumuri Nagul Meera Policy No. 674549574 Assured Sum is Rs. 2,00,000/- Together with interest and Bonus.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేది : 01-09-2025

మచిలీపట్నం.
ది.12-8-2025

వి.వై.బి.సుబ్రమణేశ్వరరావు
పిటీషనర్ల తరుపున అడ్వకేట్
మచిలీపట్నం

విజయవాడ 4వ అదనపు సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ విజయవాడ
O.S. 2406 of 2022

Between
చప్పిడి మల్లేశ్వరరావు ...వాది
మరియు

1) నరవా శిరీష W/o. లేటు సత్యనారాయణమూర్తి డి.నెం. 54-14/2-5ఎ, ప్లాట్ నెం. 202, సత్యం రేసిడెన్సీ భారతినగర్, 1వ లేన్, విజయవాడ.
2) నరవా సోనీ హసీన, తండ్రి లేటు సత్యనారాయణ మూర్తి డి.నెం. 54-14/2-5ఎ, ప్లాట్ నెం. 202, సత్యం రేసిడెన్సీ భారతినగర్, 1వ లేన్, విజయవాడ.
3) నరవా యోగ సత్య సాయి చరణ్ తండ్రి లేటు సత్యనారాయనమూర్తి డి.నెం. 54-14/2-5ఎ, ప్లాట్ నెం. 202, సత్యం రేసిడెన్సీ భారతినగర్, 1వ లేన్, విజయవాడ.
(2.3 ప్రతివాదులు మైనర్లు అయినందున తల్లి 1వ ప్రతివాది శిరీష గార్డియన్)
4) నరవా ప్రశాంతి W/O. లేటు సురేష్ డి.నెం.54-14/2-5ఎ, ప్లాట్ నెం. 202, సత్యం రేసిడెన్సీ భారతినగర్, 1వ లేన్, విజయవాడ.
5) నరవా కార్తీక్ S/O. లేటు సురేష్ (5వ ప్రతివాది మైనర్ అయినందున 4వ ప్రతివాది తల్లి గార్డియన్)

పై నెంబరు దావాలో 1 టు 5 ప్రతివాదుల నోటీసు నిమిత్తం ది. 26.08.2025 వాయిదాగలదు. కావున పై ప్రతి వాదులు ఆరోజు ఉదయం. 10.30 గం॥లకు స్వయంగా కాని లాయర్ ద్వారా కాని హజరయి ఆక్షేపణలు తెలియ వర్చుకోవలెను. లేనిచో వరోక్షయందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
కె.వి వి. నరసింహ రావు
అడ్వకేటు, విజయవాడ-2
సెల్ నెం. 7013349708

పురపాలక సంఘ కార్యాలయము, గుడివాడ

బహిరంగ వేలం నోటీసు

ఆర్.ఓ.సి.నెం.2817/2020/ఎ1: **తేది, 11-08-2025.**

గుడివాడ పురపాలక సంఘం పరిధిలో 25 సంవత్సరములు లీజు కాలము పూర్తి కాబడిన షాపులు, ఖాళీగా ఉన్న షాపులు మరియు లీజు దారు మరణించిన మున్సిపల్ షాపులకు గెజిట్ నెం.1/KST/2022 తేది. 20-01-2022 నందలి నిబంధనలు మరియు ఎమ్.సి.ఆర్. 113, తేది.21-07-2026 అనుసరించి ది. 26-08-2025వ తేది మంగళవారం, ఉదయము 11.00 గంటల నుండి గుడివాడ పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

షాపుల వివరములు :-

వ. సంఖ్య	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	షాపు నెంబరులు	రిజర్వేషన్	ధరావత్తు (రూ.)	సాల్వేన్సీ/ ఎఫ్.డి.ఆర్
1.	ఎస్.పి.ఎస్ (నార్త్) 1వ బ్లాక్	19, 23, 24, 29, 35, 36, 37, 40 మరియు ఎ9	జనరల్	1,00,000/-	5,00,000/-
2	ఎస్.పి.ఎస్ (నార్త్) 1వ ఫ్లోర్	1ఎ, 2ఎ, 14ఎ, 16ఎ, 245, 255, 332, 40ఎ మరియు 41ఎ	40ఎ-ఎస్.సి. మిగిలిన షాపులు జనరల్	50,000/-	3,00,000/-
	రత్న బిల్డింగ్ 1వ ఫ్లోర్	24, 25, 26 మరియు 27	జనరల్	50,000/-	3,00,000/-
3	కె.ఎస్.ఎమ్	1	జనరల్	50,000/-	3,00,000/-
4	ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్	5	జనరల్	50,000/-	3,00,000/-

వేలం పాటలో పాల్గొను వారు ఈ దిగువ తెల్పిన షరత్తులకు లోబడి పాల్గొన వలెను
1. పాట కాలము నందు షాపులకు నిర్ణయించిన ధరావత్తు చెల్లించ వలెను మరియు ప్రస్తుత సాల్వేన్సీ/ ఎఫ్.డి.ఆర్. సమర్పించ వలెను.
2. పురపాలక సంఘమునకు బకాయిలు ఉన్న వారు వేలం పాటలో పాల్గొనుటకు అర్హులు కారు.
3. వేలం పాట సొమ్మునకు అధనముగా ప్రభుత్వ నిబంధనలు అనుసరించి జి.ఎస్.టి చెల్లించవలసియున్నది.
4. హెచ్చు పాటదారుడు పాట ఖరారు అయిన 7 దినములలోగా 6 నెలల అద్దె డిపాజిట్‌ను జి.ఎస్.టితో కలిపి చెల్లించ వలెను. మరియు రిజిష్టరు అగ్రిమెంట్ సమర్పించ వలెను.
5. గెజిట్ నిబంధనలను విధిగా పాటించ వలెను.

వేలము షరతులు, షాపు రూముకు నిర్ణయించిన కనీస అద్దె మరియు ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు సమయములలో రెవెన్యూ విభాగం నందు తెలుసుకొనగలరు. ఏ కారణము తెలపకయే వేలము పాటను వాయిదా వేయుటకు గాని లేదా తిరస్కరించుటకు గాని మున్సిపల్ కమీషనరు వారికి అధికారము కలదు.

సం/- కమిషనరు,
గుడివాడ పురపాలక సంఘం.

యూరియా కోసం రైతుల బారులు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : నార్త్ వల్లూరు పిఎసిఎస్ గోడౌన్ దగ్గర యూరియా కోసం రైతులు పడుగాపులు కాశారు. మంగళవారం పిఎసిఎస్ కార్యాలయానికి యూరియా లోడ్ రావడంతో ఒక్కసారిగా ఎగబడ్డారు. వరి నాట్ల సీజను మొదలైన దగ్గర్నుంచి తమ పొలాల కు యూరియా అందించలేదని, ప్రస్తుతం పొలాలకు యూరియా అవసరం అని అంటున్నారు. ఎన్నడూ లేనివిధంగా రైతు యూరియా కోసం నానా కష్టాలు పడినా దొరకడంలేదని వాపోతున్నారు. ఉదయం 6 గంటల నుండే కొంతమంది రైతులు గోడౌన్ దగ్గర యూరియా కొనుగోలు చేసేదేందుకు లైన్లో క్యూ కట్టారు. సిబ్బంది 9 గంటలకు వచ్చి తాళాలుతీసే సమయానికి వందలాది మంది రైతులు ఎగబడ్డారు. స్టాక్ సరిపడినంత లేనందున ఒక్కో రైతుకు ఒక్కో బస్తా మాత్రమే ఇస్తాననడంతో రైతులు ఆగ్రహం తెచ్చుకున్నారు. పైగా పట్టాదారు పాసుపుస్తకం, అడంగల్, భూమిశిస్తు రషీదు లాంటివి తీసుకొస్తేనే యూరియా ఇస్తాం అనడంతో రైతులు అయోమయస్థితిలో పడి వాగ్వాదానికి దిగారు. అనంతరం నలుగురు పోలీసులు గోడౌన్ షటర్ మూసి యూరియా విక్రయాలు ఆపి రేపు అందిస్తామని రైతులను తిప్పిపాంచారు.

పెదప్రోలులో బారులు తీరిన రైతులు

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని పెదప్రోలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పిఎసిఎస్‌కు యూరియా వచ్చిందని సమాచారంతో రైతులు పెద్ద సంఖ్యలో బారులు తిరారు. గత కొన్ని రోజుల నుంచి యూరియా కొరత కారణంగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పెదప్రోలు సొసైటీ ఇవ్వడానికి 445 యూరియా కట్టలు వచ్చాయని తెలియగానే రైతులు క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం ఎదురు చూశారు. సొసైటీ వద్ద పోలీసు ను పెట్టి సిటీలో రాసి నంబర్లు ఇచ్చారు. కాగా ఆ యూరియా కొంతమంది రైతులు వరకే రావడంతో మిగతా రైతులు నిరుత్సాహత వ్యక్తం చేశారు. మళ్లీ వారం రోజుల వరకు యూరియా వచ్చే పరిస్థితి రాకపోవడంతో పెదప్రోలు ప్రాంత రైతులుకి యూరియా కష్టాలు తప్పేటట్లు లేవు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియాను రైతులు అందించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

ముదునూరులో రైతుల ఆందోళన

ప్రజాశక్తి-ఉయ్యూరు : పలుకుబడి కలిగిన వారికి, పెద్దరైతులకే యూరియా ఇస్తున్నారు, చిన్న, సన్నకారు రైతులకు ఇవ్వడం లేదని ముదునూరులో రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. గ్రామంలో పీఏసీఎస్ కు పదిటన్నులు, ఎరువుల వ్యాపారికి 20 టన్నులు యూరియా సోమవారం సాయంకాలం రాగా తీసుకునేందుకు రైతు మంగళవారం పీఏసీఎస్ కు, ఎరువుల దుఖాణానికి చేరుకున్నారు. పీఏసీఎస్ లో అందరికి సరిపడా యూరియా లేక పోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. తహసీల్దార్ ఎం. సురేష్ కుమార్, ఏవో నిస్సీగ్రేస్, రూరల్ ఎస్ఐ కె.సురేశ్ బాబు అక్కడకు చేరుకుని యూరియా నిల్వపై పీఏసీఎస్ సెక్రటరీ శ్రీనివాసరావుతో సమీక్షించారు. మరో 10టన్నుల వస్తే అందరికి సరిపోతుందని సెక్రటరీ తెలుపగా మార్క్ ఫెడ్, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితి తెలియపరిచారు. అనంతరం రైతులనుద్దేశించి మాట్లా డుతూ అందరికి సరిపడా యూ రియా పంపించేందుకు అధికారులు హామీఇచ్చారని, ఇప్పుడు అందని వారి పేర్ల న మోదుచేసుకుని త్వరలో పంపిణీచేస్తామని నచ్చ చెప్పారు. జైకెమికల్స్ ఎరువుల వ్యాపారి పెద్ద రైతులకే యూరియా అమ్ముతూ చిన్న సన్నకారు రైతులకు అమ్మను పొమ్మంటున్నాడని, గుళికలు కూడా తీసుకుంటేని యూరియా ఇస్తానని, అదికూడా ఎక్కువ ధర చెబుతున్నాడని, ప్రస్తుతం అవసరం లేకపోయినా గుళికలు తీసుకుని ఏమి చేసుకోవాలని రైతులు అధికారులకు మొరపెట్టుకున్నారు.



తోట్లవల్లూరు మండలంలో...



మోపిదేవి మండలంలో...



ఉయ్యూరు మండలంలో...

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య



వీరాంజనేయులు (ఫైల్)

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని తెంపల్లి గ్రామానికి చెందిన సద్గుర్తి వీరాంజ నేయులు (30) మద్యానికి బానిసై పురుగుల మందు సేవించి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి తర్వాత మృతి చెంది నట్లు ఆత్కూరు ఎస్సై చావా సురేష్ తెలి పారు. మృతుడు వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండేళ్ల నుండి మద్యానికి పూర్తిగా బానిసయ్యాడు. కూలి పనులకు వెళ్లకుండా డబ్బుల కోసం తల్లిని వేధించడం మొదలుపెట్టాడు. ఆమె డబ్బులు ఇవ్వక పోవడంతో మనస్థాపం చెంది కలుపు నివారణకు వాడే గడ్డి మందు తాగాడు.విషయం తెలుసుకున్న తల్లి విజయవాడ ప్రభుత్వ ఆసు పత్రిలో కొడుకు వీరాంజనేయులును చేర్పించింది. అక్కడ చికిత్స పొందుతూ మరణించడంతో తల్లి ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.

ఆర్‌టిసి కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం డిపో ఎదుట ఆందోళన జరిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. గవర్నర్ పేట-2 డిపో స్థల బదలాయింపు జీవోను వెంటనే ఉపసంహరిం చుకోవాలన్నారు. ఉద్యోగులకు ఐఆర్, 8వేల ఉద్యోగ ఖాళీల భర్తీ, స్టీల్ ప్లాంట్ డిపో తరలింపు, అనారోగ్య సెలవులకు పూర్తి వేతనాలు ఇతర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నైట్ అవుట్ అలవెన్స్ లు గతంలో మాదిరే ఇవ్వాలని కోరారు. అన్ని కేటగిరీలలో ఉద్యోగోన్నతులు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగిరెడ్డి, రాజు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను బాగుచేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : నారాయణరావునగర్‌లో తొలుతగా నివేశ స్థలాలు పంపిణీ చేసిన ప్రాంతంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని రోడ్లను అభివద్ధిపరిచేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కమిటీ కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరిముల్లా కోరారు. నారాయణ నగర్ లోని గురుకుల పాఠశాల సమీపంలో ఎనిమిది రోడ్లు అభివద్ధికి నోచుకోక పోవటంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, గత 25 సంవత్సరాలుగా నివాసగా ఏర్పాటు చేసుకొని జీవనం చేస్తున్న ఈ ప్రాంతం అభివద్ధి చెందలేదని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే విజయవాడ ప్రధాన రోడ్డు నుండి గురుకుల పాఠశాల వెళ్లే రోడ్డు మాత్రమే నిర్మాణం జరిగిందని, ఈ రోడ్డు నుండి అంతర్గత రోడ్లు చేయాలని కోరారు.

డిగ్రీ కళాశాలకు ఫ్యాన్లు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఆ కళాశాల1994-97 సంవత్సరాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి న్యాయవాది తిమ్మన సుబ్బారావు నాలుగు వేల రూపాయల విలువైన రెండు ఫ్యాన్లను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి నాగార్జునకి అందజేశారు. మంగళవారం కళాశాలకు విచ్చే సిన సుబ్బారావు వైస్ ప్రిన్సిపాల్ కు ఫ్యాన్లు అందజేశారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ రాజనాల అంకారావు, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వెనుక బిల్డింగ్ వద్ద మొబైల్ ఆధార్ నమోదు శిబిరాన్ని మండల పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. కొన్ని నెలల నుండి మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సచివాలయం 1,2 లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాలు నిలిచిపోయాయి. ఈ కారణంగా మండలంలోని ప్రజలు ఆధార్ నమోదు కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. ఈ కేంద్రంలో నూతన ఆధార్, ఫోన్ నెంబర్ లింక్, అడ్రస్ మార్పు, ఆధార్ మార్పు చేయడం మరి ముఖ్యంగా పిల్లలు, షెడ్యూల్ ట్రై బ్ సభ్యుల ఆధార్ నమోదు, అప్ డేట్స్ సేవలు చేస్తారని తెలిపారు. గ్రామ కార్యదర్శి ఎజే ఎల్ నరసింహారావు, వీఆర్వో ప్రకాష్, బుల్లా.త్యాగరాజు, ఆపరేటర్ సతీష్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

బెల్టుషాపు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు శివారు దింటిమేరక గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, దేవాలయం సమీపంలో ఉన్న బెల్టు షాపును తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మంగళవారం కోడూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇన్చార్జి తహసిల్దార్ సౌజన్య కిరణ్మయికి వినతి పత్రం అందించారు. గ్రామానికి చెందిన మురళీకృష్ణ వంతెన ప్రక్కన, పాఠశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి దానిలో బడ్డీ కొట్టును ఏర్పాటు చేసి బెల్టు షాపును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు పాఠశాల, దేవాలయం సమీపంలో మద్యాన్ని అమవద్దని ఎన్నిసార్లు హెచ్చరించిన పట్టించుకోవటం లేదని వినతి పేర్కొన్నారు. మురళీకృష్ణకు గతంలో ప్రభుత్వం వారు నివేశ స్థలాన్ని కేటాయించారని ఆ స్థలంలో నివసించకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నారన్నారు. కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, లంకె రవి, పోనమాల వెంకటేశ్వరరావు, లింగం వేణు, తిరుమల శెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా, గుడ్లవల్లేరు మండలంలో తిరంగా ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీ గుడ్లవల్లేరు గ్రామంలో వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, జాతీయ పతాకాన్ని ఊపుతూ దేశ ఐక్యతకు, జాతీయ సమైక్యతకు నిదర్శనంగా నిలిచారు. ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి, పంచాయతీ కార్యదర్శి ఏజేయల్ నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కృష్ణా వర్సిటీ ప్రాంగణంలో 100 అడుగుల జాతీయ పతాకంతో మంగళవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య కె రాంజీ జెండా ఊపి ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో పాటు ర్యాలీలో పాల్గొన్నారు. యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.వి బసవేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష బోధనా సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎంపీడీవో వనజ ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పాఠశాల క్రీడామైదానం నుండి ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఆమనగడ్డ గ్రామ పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు మండలంలో...

కలెక్టరేట్లో 'హర్ ఘర్ తిరంగా' సెల్ఫీ పాయింట్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : హర్ ఘర్ తిరంగా కార్య క్రమంలో భాగంగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మంగళవారం ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను పట్టుకొని ఇంచార్జ్ కలెక్టర్ సెల్ఫీ దిగారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు పలువురు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో కార్మికుల ధర్నా



ధర్నాలో పాల్గొన్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆద్వర్యంలో మంగళవారం ఆటో కార్మికులు కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. కష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రాపు పోలి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు లేని నిరుద్యోగులు బ్యాంకుల్లో లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతిసెలా ఇయంఐలు చెల్లిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. జిల్లాలో సుమారు ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో యూనియన్ నాయకులు ఏ వెంకటేశ్వరరావు, కే పోతురాజు, ఎండి కరీముల్లా, యూనియన్ నాయకులు కే దావీదు, ఎం డి.కరిముల్లా, సిహెచ్ జయరావు, కష్ణ యోహాను అశోక్ దామోదర్ రావు, ఎండి భాష గిరిబాబు ఆటో కార్మికులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఇంచార్జి కలక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం అందించారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** కృష్ణా జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్-సిఐటియు ఇచ్చిన పిలుపుమేరకు వాహన మిత్ర కింద 25 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ స్థానిక తహసీల్దార్‌కు ఆటో కార్మికులు వినతిపత్రం అందించారు. సిఐటియు మండల కన్వీనర్ మాజేటి శివ శ్రీనివాసరావు, ఆటోకు వర్కర్ యూనియన్, పెడన రూట్ ప్రెసిడెంట్, ఇమానీలు, ఎండి జాబీర్, ఎల్ నాగరాజు, కే నాగరాజు పాల్గొన్నారు.

ఆర్‌టిసి స్థలాలను కాపాడాలని ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ పాతబస్టాండ్ కార్పొరేట్ లూలూ మాల్‌కు ఇస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 137 రద్దు చేయాలని, ఆర్టీసి స్థలాలను కాపాడాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా డిపో ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ పాతబస్టాండ్ స్థలాన్ని అతి కారు చౌకగా లూలూ కంపెనీకి దారాదత్తం చేయడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి స్థలాలను


ఇబ్రహీంపట్నంలో...

ప్రయివేటు వ్యక్తులకు, సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టరాదని అన్నారు. ఉద్యోగ, కార్మిక, ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఆర్టీసి స్థలాన్ని లూలూ కంపెనీకి అప్పగించినట్లయితే సంస్థలోని అన్ని యూనియన్లను కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. సంస్థలోని ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లుకల్పించాలని కోరారు. ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విశాఖ స్టీల్ సిటీ డిపోని అక్కడే ఉంచాలని, పి ఆర్ సి కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఐ ఆర్ ని ప్రకటించాలని, ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.,ప్రస్తుత ఇహెచ్‌ఎస్ కాకుండా పాత వైద్య విధానం కావాలని, అర్హత ఉన్న మహిళా సోదరీమణులకు చైల్డ్ కేర్ సెలవులు ఇవ్వాలని,గ్యారేజి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాన్ ఆపరేషన్ ఉద్యోగుల సమస్యలను,సిక్ శాలరీలకు పూర్తి జీతం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌పేట-1, 2 గ్యారేజి అధ్యక్ష, కార్యదర్శులు గోపి, మురళి, సుబ్రహ్మణ్యం, చంద్రమోహన్, శ్రీనివాస్, పెరుమాళ్ల పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డిపో గేటు


విజయవాడలో...

వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు మాట్లాడుతూ తక్షణమే పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే జీవోను రద్దు పరచాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం లేదా ఆర్టీసీ సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఖాళీలను భర్తీ చేయాలని, నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి పి శ్రీనివాసరావు, అధ్యక్షులు బి.వి.ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.ఆంజనేయులు, గ్యారేజ్ కార్యదర్శి వి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మించాలని ధర్నా

ప్రజాశక్తి ఎ.కొండూరు: అధ్వానంగా ఉన్న మచిలీపట్నం, నూజివీడు, కల్లూరు ఆర్‌అండ్‌బి రహదారి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులు కుమ్మరి కుంట మెయిన్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సీనియర్ నాయకులు భూక్యా బిచ్చా మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి ఈ రోడ్డుపై గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ రోడ్డుపై తరచుగా భారీ వాహనాలు తిరుగుతుండటంతో వర్షాలకు గుంతలు పెద్దవి అయి ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, భూక్యా బాలు, నాగరాజు, ప్రశాంత్, స్వామి, బుద్ధుడు పాల్గొన్నారు.

గాలీబ్‌రావు వర్ధంతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి సిపిఎం సీనియర్ నాయకులు సామల గాలిబ్ రావు 5వ వర్ధంతి స్థానిక సిఐటియు కార్యాలయంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కమిటీ సభ్యులు ఆలేటి విటల్‌రావు మాట్లాడుతూ మొదటి నుంచి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన వ్యక్తి గాలిబ్ రావు అని, కొండపల్లిలోని మోహన్‌రావునగర్ భూ పోరాటంలో ముందుండి నడిపించిన నాయకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు కొండలరావు, ఎస్.బాష, లింగాల పార్వతి, కానుకుర్తి బేబీ, కోటేశ్వరరావు, బాడిస వెంకటేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, నారాయణ, పాపయ్య పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ పోటీల్లో
ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్ రాముకు అవార్డు

ప్రజాశక్తి-విజయవాడ: ఫొటోగ్రఫీ పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్ ఎ.రామచంద్రరావు "జాతీయ స్థాయి ఎచీవ్‌మెంట్" అవార్డును సాధించారు. ఆంధ్రప్రదేశ్ పొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిపిజెఎ) ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ఫొటో జర్నలిస్టుల నుంచి ఆన్‌లైన్ ద్వారా ఎంట్రీలను ఆహ్వానించి జాతీయ స్థాయిలో పోటీలను విజయవాడ కేంద్రంగా నిర్వహించారు. జర్నలిజంలో స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న వారిలో 11 మందికి ఎచీవ్‌మెంట్ అవార్డులు రాగా వారిలో ప్రజాశక్తి పొటో గ్రాఫర్ రామచంద్రరావు స్పాట్ న్యూస్ పొటో గ్రఫీ సెషన్‌లో ఎచీవ్‌మెంట్ అవార్డు సాధించినట్లు ఒక ప్రకటనలో కమిటీ మంగళవారం తెలిపింది. ఎపిపిజెఎ ప్రధాన కార్యదర్శి ఎం మహేష్, అధ్యక్షులు సిహెచ్‌విఎస్ విజయ్‌భాస్కరరావు ఈ పొటీల ఫలితాలను మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్ వేదికగా విడుదల చేశారు. ఈ నెల 19న జరిగే అంతర్జాతీయ పొటోగ్రఫీ డే నాడు విజేతలకు అవార్డుల ప్రధానం చేయనున్నట్లు నిర్వహుకులు తెలిపారు. ఎచీవ్‌మెంట్ అవార్డు సాధించిన రామచంద్రరావుకు ఎపిడబ్ల్యుజెఎఫ్ ఉమ్మడి కృష్ణాజిల్లా కమిటీ, ప్రజాశక్తి విలేకరులు, సిబ్బంది హర్షం ప్రకటించి, శుభాకాంక్షలు తెలిపారు.


అవార్డు సాధించిన ఫొటో

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ సంవత్సర కార్యక్రమంగా విజయవాడలోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఆలిండియా ఇన్విటేషనల్ వాలీబాల్ టోర్నమెంట్ రెండోరోజుకు చేరుకుంది. సోమవారం రాత్రి 2 గంటల వరకు జరిగిన వాలీబాల్ మహిళా విభాగం పోటీల్లో అజంప్షన్ కాలేజీపై చెన్నై ఐసిఎఫ్ జట్టు, ఎంసిఎఫ్ టీంపై దక్షిణ మధ్య రైల్వే, తమిళనాడు ఎస్డీఏటీపై ముంబై సెంట్రల్ రైల్వే, చెన్నై ఎస్‌ఆర్‌ఎం-ఐఎస్‌ఎపై పుణె బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జట్లు గెలిచాయి. మంగళవారం జరిగిన వాలీబాల్ మహిళా టోర్నమెంటులో అజంప్షన్ కాలేజీపై ముంబై సెంట్రల్ రైల్వే జట్టు విజయం సాధించింది. ఆలిండియా వాలీబాల్ పురుషుల టోర్నమెంటులో నిన్నరాత్రి చెన్నై ఎస్.ఆర్.ఎం.పై కేరళ బిషప్ మోర్ కళాశాల,



ఎస్.ఏ.జి.టి.ఇ.పై హోలీ గ్రేస్, గుజరాత్ ఎస్.ఎ.ఐ.పై కర్పాగం (కోయంబత్తూర్), ఎస్ఏఐ టీంపై చెన్నై లయోలా విజయభేరి మోగించాయి. మంగళవారం జరిగిన పురుషుల వాలీబాల్ టోర్నమెంటులో కోయంబత్తూర్ లోని కర్పాగం జట్టుపై చెన్నై ఎస్‌ఆర్‌ఎం టీం గెలిచింది. ఈ నెల 14 వరకు ఈ టోర్నమెంటు జరుగుతుంది.

పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ నగరంలో అర్హులైన వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్య బాబు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయినప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయకుండా తీవ్ర కాలయాపన చేస్తుందన్నారు. దీని వల్ల లబ్ధిదారులు తీవ్ర మానసిక శోభకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఆదిలక్ష్మి, కె సూరిబాబు, రమణమ్మ, జగ్గారావు, నారాయణరావు, సుబ్బారాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట సిఐటియు మహాసభ మంగళవారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. విస్సన్నపేట సిఐటియు నూతన కన్వీనర్‌గా



ఆకుల శ్రీనివాసరావు, కో కన్వీనర్‌గా చిలకమ్మ, కమిటీ సభ్యులుగా మర్రిబోయిన అప్పారావు, శ్రీనివాసరావు, జయశ్రీ, నక్క తిరుపతమ్మ, విజయనిర్మల, లక్ష్మీకుమారి, గోనెల మురళి, అలవాల శ్రీనివాసరావు, జమలయ్య, సన్యాల్, నాగేశ్వరరావు, నాగరాజు, సత్యవతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, బలగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పున:ప్రారంభించాలని, కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని మహాసభలో తీర్మానించారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-విజయవాడసిటీ: అజిత్ సింగ్‌నగర్ ప్రాంతంలో కళ్లే లలిత వీధిలో మంగళవారం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్లే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్లే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి, జయదుర్గ, మేఘవాణి పాల్గొని కళ్లే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెలా 12వ తేదీన క్రమం తప్పకుండా గత 45 నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్లే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎం.జశ్విన్, జి.ధ్రువన్ పాల్గొన్నారు.

బోధన, పరిశోధనల్లో
క్వాంటమ్ కంప్యూటింగ్ కీలకం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : సమీప భవిష్యత్తుల్లో క్వాంటం కంప్యూటింగ్ అన్ని రంగాల్లో కీలకం కానున్నదని, ప్రత్యేకంగా బోధన, పరిశోధన రంగాల్లో క్వాంటం అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. సౌజన్య అన్నారు. కెబిఎన్ కళాశాల ఐక్యుఎసి విభాగం ఆధ్వర్యంలో "క్వాంటమ్ కంప్యూటింగ్-భవిష్యత్ సాంకేతిక విప్లవం" అనే అంశంపై నిర్వహించిన అధ్యాపక శిక్షణ కార్యక్రమంలో సౌజన్య ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధన, పరిశోధన రంగాల్లో అన్వయించేందుకు క్వాంటం సిద్ధాంతాలు ఉపయోగిస్తాయన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాథమిక సూత్రాలు, క్లాసికల్ కంప్యూటింగ్ కి ఉన్న తేడాలు, క్వాంటమ్ బిట్స్ (క్విబిట్స్) ప్రాధాన్యత, సూపర్ పొజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి కీలక సూత్రాలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తాజా పరిశోధనలు, క్వాంటమ్ అల్గారిథంలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోగ్రఫీ, మెడికల్ రీసెర్చ్ వంటి విభాగాలలో క్వాంటమ్ కంప్యూటింగ్ విస్తృత ప్రయోగాలను ఉదాహరణలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, ఐక్యుఎసి కో ఆర్డినేటర్ షమీమ్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సాయికృష్ణ పాల్గొన్నారు.

విజయవాడలో 'పరదా' యూనిట్ సందడి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవాడ నగరంలో పరదా చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా సత్యనారాయణపురంలోని అలీఖా బంకెట్ హాల్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తాను చాలా కష్టపడి చేశానని తెలిపారు. లేడీ ఓరియంటెడ్ రోల్లో తాను మొదటిసారిగా నటించినట్లు చెప్పారు. ప్రతి హీరోయిన్ ఇలాంటి క్యారెక్టర్ కావాలని కోరుకుంటుందన్నారు. ఈ నెల 22వ తేదీన విడుదల కానున్న చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ పరదా చిత్రం ట్రైలర్ కి ఇప్పటికే విశేష స్పందన లభించిందన్నారు.పరదా



చిత్రానికి రామ్ చరణ్ ట్రైలర్ లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, గౌతమ్ మీనన్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారనీ వివరించారు.

మౌలిక వసతులు కరువు



ఆరుబయట వంట చేస్తున్న కార్మికురాలు

- ఆరుబయటే వంట
- అమలు కాని ప్రభుత్వ హామీలు
- ఐదు నెలలుగా గౌరవ వేతనంరాక ఇబ్బందులు
- మధ్యాహ్న భోజనం కార్మికుల వెతలు వర్ణనాతీతం

ప్రజాశక్తి - గన్నవరం : మధ్యాహ్న భోజన పథకంలో పురోగతి ఉండడం లేదు. ఏయేటికాయేడు చెబుతున్న మాటలు, ఇస్తున్న హామీలు అమలు కావడం లేదు. గన్నవరం మండలంలో వంట గదులు, మంచినీరు, కరెంటు సమస్య ఎక్కువగానే ఉంటోంది. కొన్నిచోట్ల వంట గదులు లేకపోవడంతో వంట ఏజన్సీ కార్మికులు ఆరుబయట చేస్తున్నారు. కొందరు ఇళ్ల వద్ద వండి తీసుకొస్తున్నారు. బడి పిల్లలకు వేడివేడి అన్నం వడ్డించి పెట్టాలని చెబుతున్న ప్రభుత్వం అవసరమైన వంట గదులు, ఇతర సద పాయాలు కల్పనలో మీనమేషాలు లెక్కిస్తోంది. ముఖ్యంగా వంట ఏజెన్సీలు సొంతంగా గ్యాస్ బండలు కొని పంట చేయడానికి పడుతున్న అవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయి. ప్రభుత్వం ఇస్తున్న బడ్జెట్ చాలా వరకు గ్యాస్ కే సరిపోతుందని మహిళలు చెబుతున్నారు. 9 10 తరగతి విద్యార్థులకు వంట చేసే కార్మికులకు గౌరవ వేతనం ఐదు నెలలుగా పెండింగ్లో ఉంది. మండలంలో 49 పాఠశాలలో ఉండగా 5030 మంది రోజు భోజనం చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తున్నా వంట వారికి అవస్థలు తప్పడం లేదు. ఆరుబయట చేయలేక ఇళ్ల వద్ద వండి తీసుకొస్తుంటే అభ్యంతరాలు పెడుతున్నారు. అదే పాఠశాలలో వంట షెడ్డులో వండితే వేడిగా ఉంటుంది. దానిని చల్లార బెట్టి ఉపాధ్యాయులు సమక్షంలో పిల్లలకు వడ్డిస్తారు. ఈపరిస్థితి అన్ని పాఠశాలల్లో ఉండటం లేదనే వాదనుంది. ప్రభుత్వం వంటగదుల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

భోజనం పట్ల పిల్లల్లో పెరుగుతున్న ఇష్టం

మధ్యాహ్న భోజన పథకం ప్రారంభంలో చాలా మంది పిల్లలు భోజనం చేయడానికి పెద్దగా ఆసక్తి చూపేవా రు కాదు. బియ్యం మంచివి ఇవ్వడంతో అన్నం తినేందుకు పిల్లలు ఆసక్తి చూపుతున్నారు. వంట ఏజన్సీలు బాగా కూరలు చేయడంతో ఇష్టంగా తింటున్నారు. కొంతమంది ఇంటి వద్ద నుంచి అన్న తెచ్చుకుని, కూరలు స్కూలులో తీసుకునే పరిస్థితి పోయింది. పప్పు, కూరలు, సాంబారుతో పాటువారానికి మూడు కోడిగుడ్లు, లేకుంటే ఒకవారం అరటి పండు పెడుతున్నారు. పప్పు చెక్క ఇస్తున్నారు. దీంతో అందరూ భోజనం చేస్తున్నారు. అన్ని పాఠ శాలల్లో టీచర్లు భోజనం రుచి చూసి మరీ పిల్లలకు వడ్డిస్తున్నారు. ఎవరైనా పిల్లలు తినడానికి వెనుకాడితే వారిని ఒప్పించి దగ్గరుండి భోజనం పెట్టిస్తున్నారు. ఒకసారి తిన్న తర్వాత భోజనం రుచిగా ఉండటంతో ఆ మరుసటి రోజు నుంచి అందరితో కలిసి తింటున్నారు. గన్నవరం మండలంలో 49 ప్రభుత్వ స్కూళ్లలో భోజనం రోజుకు 5,030 మంది చేస్తున్నారు. అయితే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు కనుగుణంగా పిల్లల బడ్జెట్ పెంచాలని వంట కార్మికులు కోరుతున్నారు.

బిల్లుల చెల్లింపులోనూ ఆలస్యమే...

నిర్వాహకులు ఆసక్తిగా వంట చేసి పెడుతున్నారు. ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో అలక్ష్యం వహిస్తోంది. ఐదు నెలల పాటు బిల్లులు పెండింగ్ పడటంతో ఏజన్సీ మహిళలు అప్పులతో ఇబ్బందులు పడుతున్నారు. చిల్లర దుకాణాల్లో సరుకులు అప్పులు తీసుకొచ్చి పెట్టి సకాలంలో బిల్లలు రాకపోవడంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి కడుతున్నారు. జిల్లా పరిషత్ హైస్కూళ్లలో వందల సంఖ్యలో పిల్లలు ఉండటంతో బిల్లులు కూడా అధికంగా ఉంటాయి. ఒక్కో స్కూలుకు నెలకు రూ.75 వేల నుంచి రూ.80 వేల దాకా బిల్లు అవుతోంది. అంత బిల్లు మూడు నెలలు ఆగితే లక్షల్లోకి చేరుతుంది. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. నెలవారీగా బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు.



ఎరువులు సక్రమంగా అందించాలి :ఏడిఎ

ప్రజాశక్తి-గన్నవరం : రైతులకు ఎరువులు సక్రమంగా అందించాలని ఏడీఏ సునీల్ అన్నారు. మంగళవారం గన్నవరం మండల వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్ అధ్యక్షతన గన్నవరం మండలంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణదారులకు, ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ సీఈఓలకు యూరియా ఎరువు పంపిణీ పై సమావేశం నిర్వహించారు. పిఎసిఎస్ లుకు , ప్రైవేటు డీలర్లకు యూరియా సరుకు వచ్చిన వెంటనే మండల వ్యవసాయ అధికారి వారికి తెలియజేయాలన్నారు. ఒకే రైతుకు ఎక్కువ కట్టలు ఇవ్వకుండా రైతుల సాగు విస్తీర్ణాన్ని బట్టి సాధ్యమైనంతవరకు ఎక్కువ మంది రైతులకు యూరియా అందే విధంగా ఇవ్వాలని చెప్పారు. ఏ రైతులకు ఎంత యూరియా పంపిణీ చేశారో రైతుల జాబితాను సంబంధిత మండల వ్యవసాయ అధికారి కి సమర్పించాలని చెప్పారు. ఎరువులు పంపిణీ చేసేటప్పుడు ఎప్పటికప్పుడు అమ్మకపు వివరాలను ఈ పాస్ మిషన్లో ఆన్లైన్ చేయాలని అన్నారు. యూరియా ఎరువును అధిక ధరకు అమ్మిన లేదా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గోతులతో వాహనదారుల ఇక్కట్లు



గోతిలో దిగబడిన ఆటో

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామం నుంచి మల్లాయి చిట్టూరు వెళ్లే రహదారి భారీగా గోతులు ఏర్పడడంతో మంగళవారం ఘంటసాల నుంచి యూరియా తీసుకు వెళు తున్న ఆటో భారీ గుంతలో దిగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే ఈ రహదారి నిర్మాణాన్ని ప్రారం భించింది. కానీ రహదారి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో భారీ గుంతలతో అస్తవ్యస్తంగా తయారయింది. దానికి తోడు వర్షాకాలం కావ డంతో భారీ గొంతులో నీరు నిలిచి రోడ్డు కనిపించడం లేదు. దీనివల్ల పలు ప్రమాదాలు జరుగు తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిన రహదారి కూడా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పిఎసిఎస్ చైర్మన్ల బాధ్యతలు



బాధ్యతలు స్వీకరిస్తున్న ఉల్లిపాలెం చైర్మన్, సభ్యులు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీమెన్ కమిటీ చైర్మన్గా బొలిశెట్టి విట్టల్రావు, సభ్యులుగా విశ్వనాథపల్లి ప్రభుదాస్, బడే శ్రీనివాసరావు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అందుబాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మత్తి అర్జున్ రావు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిధి లోని లింగారెడ్డిపాలెం గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీమెన్ కమిటీ చైర్మన్ గా కోట సుబ్బారావు, సభ్యులుగా నల్లూరి చిన్నభూశంకరరావు, ఉప్పల కోటేశ్వరరావు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పంచా యతీ సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గా, సీఈఓ చిట్టిప్రోలు సుబ్బారావు, సిబ్బంది కడవకొల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూత నంగా ఎంపికైన చైర్మన్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో కేటాయించిన పదవికి వన్నె తెచ్చేలా కృషి చేస్తానని రైతులందరికీ అందు బాటులో ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

రుద్రపాక సొసైటీకి పిన్నమనేని నియామకం

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని తొమ్మిది సొసైటీలకు ప్రభుత్వం త్రీమెన్ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రుద్రపాకకు మాజీ మంత్రి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, చినలింగాలకు కొలకలేటి భవానీప్రసాద్, ఇలపర్రుకు సుంకర శ్రీనివాసరావు, జనార్ధనపురానికి కొల్లారెడ్డి శివనారాయణస్వామిరెడ్డి, కుదరవల్లికి అల్లాడ చంద్రమౌళి, పెదవిరివాడకు మావులేటి ముకేశ్, పోలుకొండకు పర్వతనేని వెంకటరామప్రసాద్, తమిరిశకు తోట ధర్మారావు, వెన్ననపూడికి సూరపనేని నాగేశ్వరరావులను చైర్మన్లుగా నియమించారు.

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో ఇంజనీరింగ్ విద్యలో మొదటి సంవత్సరం విద్యార్థులకు జీరో సెమిస్టర్లో భాగంగా వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్, ప్రవర్తనా నైపుణ్యాల శిక్షకులు, డైరెక్టర్,కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, హైదరాబాద్ నుండి ముఖ్య అతిథి సాంద్ర సుధీర్ విచ్చేశారు. విద్యార్థికి స్ఫూర్తిని కలిగించేలా 'నీ జీవిత నిర్మాణ శైలి నీవే ఒక అద్భుత శిల్పివి' అను అంశంపై సందేశాత్మక ప్రసంగాన్ని సాంద్ర సుధీర్ చేశారు. విద్యార్థి జీవితం వెలగాలంటే మనస్సును నియంత్రణలో ఉంచుకుని, విషయాన్ని విభిన్నంగా ఆలోచన చేసి, ఆచరణలో పెట్టె నైపుణ్యం కలిగి ఉండాలని అభిప్రాయపడ్డారు. సామాజిక పరిస్థితులకు అనుగుణంగా మనిషి మానసిక పరిస్థితిని నాలుగు రకాలుగా వర్ణించవచ్చునని వివరణాత్మక ఉదాహరణలతో తెలిపారు. సామాజిక పరిస్థితులకు భిన్నంగా గౌరవ మర్యాదలు పొందడానికి విద్య ఒక సాధనమని, దానికి క్రమశిక్షణాయుత కృషి, పట్టుదలలే ఇంధనమన్నారు. కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.సిద్ధయ్య, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, డైరెక్టర్స్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి-కంకిపాడు : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వై. నళినికుమారి అధ్యక్షతన అంగన్వాడీల కంకిపాడు ప్రాజెక్ట్ మహాసభ కంకిపాడులో మంగళవారం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో 42 రోజులు పాటు చేసిన సమ్మె సందర్భంగా కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మినీఅంగన్వాడీలు అంగన్వాడీలుగా మార్చాలనే జీవోను వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా పోషణ ట్రాకర్ లోని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో నూతన కమిటీని ఈ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులురాలుగా వై నళిని కుమారి, కార్యదర్శి ఎం రేవతి, కోశాధికారి లక్ష్మీ ప్రసన్న బీ కాలేశ్వరి ఉపాధ్యక్షురాలుగా ఎం రమాదేవి సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

అంగన్వాడీల ఆందోళన



ప్రజాశక్తి-బంటుమిల్లి : కొత్త ఫోన్లు ఇవ్వాలని కోరుతూ బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్ వాడీలు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మం డల కన్వీనర్ మాజేటి శివ శ్రీనివాసరావు, సిఐటియు సెక్రెటరీ సభ్యురాలు పరుచూరి ధనశ్రీ మాట్లాడారు. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్య దర్శులు గోపి లక్ష్మి, కృష్ణవేణి కోశాధికారి గీత, శ్రీదేవి పాల్గొన్నారు

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యా వ్యాప్తికి తన వంతు సహకారం అందించిన



ఉపాధ్యాయులు తోట అనంతయ్య అభినందనలని ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సిహెచ్ అనిత అన్నారు. మండల కేంద్రమైన ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న తోట అనంతయ్య పదవ తరగతి ఇంగ్లీష్ సబ్జెక్టులో ఏపీ ఎస్ సి ఈ ఆర్ టి విడుదల చేసిన స్టడీ మెటీరియల్ ను తన సొంత ఖర్చులతో బుక్ లెట్ లుగా తయారు చేయించి పాఠశాలలోని 30 మంది పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా మంగళ వారం అందజేశారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పులి శ్రీనివాసరావు, ప్రధానో పాధ్యా యుని సిహెచ్ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ఎక్కువమంది విద్యార్థుల ప్రవేశాలతో పాటు ఉత్తమ పరీక్ష ఫలితాల సాధనకు కృషిచేయాలని ఇంటర్మీడియట్ రీజినల్ జాయిం ట్ డైరెక్టర్ ఎం. ఆదినారాయణ అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్తో మంగళవారం ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమీక్ష సమావేశం నిర్వహించి పరీక్ష ఫలితాలు, ప్రవేశ ప్రక్రియ, బోధనా ప్రణాళిక, పరిపాలన అంశాలపై చర్చించి తీసుకోవసిన చర్యలపై సమీక్షించారు. అనంతరం కళా శాలలో తరగతిగదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా డిప్యూటీ ఆఫీసర్ ఎస్. సరళకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్బిఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాంబే కాలనీ ఆర్‌యుబి వెంటనే నిర్మించండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ
వాంబేకాలనీ ప్రాంతంలో రైల్వే అండర్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. పాలకుల నిర్లక్ష్యం ప్రమాదాలు చోటుచేసుకుని ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు. విజయవాడ వాంబే కాలనీలో సిహెచ్.బాబూరావు, పలువురు సిపిఎం నేతలు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రైల్వే లైన్ దాటటానికి స్థానికులు పడుతున్న ఇబ్బందులను గమనించారు. రేషన్ డిపోలను సందర్శించి ప్రజా పంపిణీ వ్యవస్థ తీరు గురించి ప్రజలతో మాట్లాడారు. పలుచోట్ల స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ నగరంలోని వివిధ ప్రాంతాల్లోని పేదల ఇళ్లను తొలగించి వాంబే కాలనీలో పునరావాసం కల్పించి దాదాపు రెండు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ మౌలిక సదుపాయాల కల్పన పూర్తి కాలేదన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం వీసమెత్తు ముందుకు సాగటం లేదన్నారు. అలాగే అజిత్‌సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్ నిర్మాణంపై ఎంఎల్ఎ బొండా ఉమా 2014 నుండీ చెబుతున్నారని, కానీ ఇప్పటికీ అనుమతులు కూడా మంజూరు చేయించలేదని విమర్శించారు. ఈ పర్యటనలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు, కమిటీ సభ్యులు ఎస్కే పీర్ సాహెబ్, స్థానిక నాయకులు జె.కళ్యాణ్, అప్పన్న, ఓంకార్, పి.రవి, మురళి, విద్యార్థి నాయకుడు షణ్ముఖ పాల్గొన్నారు.


వాంబేకాలనీలో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం?

ప్రాణాపాయస్థితిలో తల్లి, నవజాత శిశువు

ప్రజాశక్తి-జి.కొండూరు: జి.కొండూరు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తల్లీ బిడ్డ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. కందులపాడు



గ్రామానికి చెందిన వీసం కోటేశ్వరరావు మేరీ దంపతుల కుమార్తె శ్రావణిని కుటుంబ సభ్యులు జి.కొండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. స్కానింగ్ చేసి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారని, సాధారణ డెలివరీ అవ్వడానికి అవకాశం ఉందని వారిని ఆసుపత్రిలోనే జాయిన్ చేసుకున్నారు. డాక్టర్ లేకుండానే హెడ్ నర్స్, సిబ్బంది డెలివరీ చేసే ప్రయత్నం చేశారనికుటుంబ సభ్యులు చెబుతున్నారు. జి.కొండూరు ప్రాథమిక వైద్య సిబ్బంది పట్టించుకోకపోవడంతో 108కు ఫోన్ చేసి మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి శ్రావణిని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. శ్రావణి స్కానింగ్ రిపోర్టు చూసిన మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తల్లి బిడ్డ ప్రాణానికి హాని ఉందని, విజయవాడ ఆసుపత్రికి రెండు గంటల్లో తీసుకెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు దగ్గరలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. శిశువు ఉమ్మనీరు తాగడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. శ్రావణి ఆరోగ్య పరిస్థితి కూడా ప్రమాదకరంగా ఉంది. జి కొండూరు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమ బిడ్డకు ఈ పరిస్థితి వచ్చిందని శ్రావణి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎల్బీఆర్ సీఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె అప్పారావు అన్నారు. ఎల్బీఆర్ సీఈ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 71 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్చార్జి ఉమామహేశ్వర్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ మైలవరం సబ్ డివిజన్ బ్రాంచ్ శివహరిప్రసాద్ పాల్గొన్నారు.

15న జైహింద్ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశకి-నందిగామ: నందిగామ రైతు పేట వద్ద ఈ నెల 15న జైహింద్ హాస్పిటల్‌ను



ప్రారంభిస్తున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.జి.యశ్వంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ ఆర్మీలో ఐదు సంవత్సరాలు వైద్య సేవలు అందించటం జరిగిందని తెలిపారు. నందిగామలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండే విధంగా ముఖ్యమైన అన్ని విభాగాల వైద్య బృందంతో జైహింద్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ డా. ఆశం భావన మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే ఆశయంతో జైహింద్ హాస్పిటల్ ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా ఆగస్టు 31 వరకు అందరికీ ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-వత్సవాయి: మేనత్తపై మేనల్లుడు దాడి చేసిన సంఘటన పెనుగంచిప్రోలు మండల పరిధిలోని వెంగనాయకునికిపాలెంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అర్జున్ తెలిపిన వివరాల ప్రకారం యాదల మరియమ్మ, భర్త రాము గ్రామంలో నివసిస్తూ ఉంటారు. వరుసకు మేనల్లుడు అయిన ముల్లగిరి నరేంద్రకు మరియమ్మకు డబ్బు దగ్గర వివాదం తలెత్తింది. ఈ క్రమంలో కత్తితో మరియమ్మపై దాడి చేశాడు. ఈ కేసులో నిందితుడిని పోలీసులు రెండు గంటల్లోనే పట్టుకున్నారు.

రేషన్ దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి-వీరులపాడు: వెల్లంకి గ్రామంలోని ప్రభుత్వ రేషన్ దుకాణాలను తాసిల్దార్ పి.రవికుమార్, డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు దుకాణాల్లోని సరుకుల నిల్వలను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతుందో లేదోనని లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిఒక్కరికీ సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామని, వృద్ధులకు ఇంటి వద్దనే పంపిణీ చేస్తామన్నారు.

డిఎస్‌సిలో 250 మందికి ఉద్యోగావకాశాలు

ప్రతిభ డైరెక్టర్ జంపాన సుధాకర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏపీ మెగా డీఎస్సీ ఫలితాల్లో విజయవాడ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. ప్రతిభ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన అభ్యర్థుల్లో 250 మందికి పైగా ఉద్యోగాలకు అర్హత సాధించారని సెంటర్ డైరెక్టర్ జంపాన సుధాకర్ స్పష్టం చేశారు. కష్ణలంకకు చెందిన తాపీ కార్మికుని కుమార్తె కె.వి దుర్గాభవాని ఎస్‌జిటి తెలుగులో 93.4 శాతం మార్కులు సాధించి రాష్ట్రంలో టాపర్ గా నిలిచిందని ఆయన వివరించారు.: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు అత్యుత్తమ మార్కులతో ఉద్యోగాలు సాధించారు. ఎస్ జి టి విభాగంలో వంద మందికి పైగా అభ్యర్థులు, స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 150 మందికి పైగా అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత సాధించారని సెంటర్ డైరెక్టర్ జంపాని సుధాకర్ వివరించారు. కష్ణలంకకు చెందిన తాపీ కార్మికుని కుమార్తె కేవీ దుర్గా భవాని ఎస్‌జిటి విభాగంలో



93.4 శాతం మార్కులు సాధించి టాపర్గా నిలిచిందని ఆయన తెలిపారు. ఈ విజయానికి సహకరించిన అభ్యర్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపకులకు ఆయన అభినందనలు తెలిపారు. తమ సెంటర్లో ఇచ్చిన శిక్షణతోపాటు మెటీరియల్, రోజువారి, వారాంతపు పరీక్షలు, గ్రాండ్ టెస్ట్ ల నిర్వహణ వల్ల అత్యుత్తమ ఫలితాలు రావడం గర్వంగా ఉందన్నారు. అనంతరం టాపర్గా నిలిచిన దుర్గ భవాని మాట్లాడుతూ ప్రతిభ కోచింగ్ సెంటర్ అధ్యాపకులు ఇచ్చిన అత్యుత్తమ శిక్షణ మెటీరియల్ తన విజయానికి కారణమన్నారు. ప్రతిరోజు నిర్వహించిన పరీక్షలు తన విజయానికి ఉపకరించాయన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విద్యాధరపురం బెజవాడ రాజారావు హైస్కూల్లో మంగళవారం మద్యపానం, మాదకద్రవ్యాల నిషేధం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్ గర్రె శంకర్రావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాలకు బానిసలైతే వచ్చే ఆనారోగ్య సమస్యలు గురించి వివరించారు. చెడు వ్యసనాలకు బానిసలై ఉజ్వల భవిష్యత్తు నిర్వీర్యం చేసుకోవద్దని హితవు పలికారు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి.రామశివ మాట్లాడుతూ యువత జీవితాలను నిర్వీర్యం చేసే మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని హితవు పలికారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని జీవితంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమలంఓ ఈగల్ డిపార్ట్మెంట్ ఎస్ఐ వీరాంజనేయులు, స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు, స్కూల్ సెక్రెటరీ శ్యాం ప్రకాష్, ప్రిన్సిపల్ కేఎల్ ప్రసన్న పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో లైన్‌మన్ మృతి

ప్రజాశక్తి-వీరులపాడు: జయంతి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది విధి నిర్వహణలో ఉన్న ఓ లైన్‌మెన్ విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. మృతుడిని చెరువు మాదారం నాయక్‌గా గుర్తించారు. నాయక్ కొత్తగా విధుల్లో చేరిన లైన్‌మెన్. జయంతి గ్రామంలోని ఓ విద్యుత్ స్తంభం ఎక్కి వైర్లను సరిచేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రసరణ జరిగి షాక్‌కు గురయ్యాడు. దీంతో అతను స్తంభం పైనుంచి కిందపడిపోయాడు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

త్వరలో ఎయిర్ అంబులెన్సులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బెంగళూరుకు చెందిన ఎయిర్ అంబులెన్స్ సంస్థ ఇంటిగ్రేటెడ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్ ప్రారంభించనున్నదనీ సంస్థ ప్రతినిధి ఎస్. మణి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీఏటిటి, రాష్ట్రంలో ట్రామా కేర్ను మెరుగుపరచడానికి తన ఇంటిగ్రేటెడ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్‌ను ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించింది అన్నారు. 'ఫ్లయింగ్ ఐసీయూ'లను అధునాతన ఐసీయూ మౌలిక సదుపాయాలు మరియు శిక్షణ పొందిన ఏరో-మెడికల్ బృందంతో కూడిన హెలికాప్టర్లు విమానాలను ఉపయోగిస్తుందని తెలిపారు.. ఇవి ముఖ్యంగా గ్రామీణ పాక్షిక-పట్టణ ప్రాంతాలలో, కీలకమైన గోల్డెన్ అవర్లోగా ప్రమాద స్థలంలోనే అత్యవసర సంరక్షణను అందిస్తాయని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎగువ నుండి వరద నీరు దిగువకు విడుదల చేయుచున్న నేపథ్యంలో వరద నీటి ప్రవాహం ప్రస్తుతం 84 వేలు క్యూసెక్కుల వరదనీరు క్రమ క్రమంగా 3 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉన్నందున కష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం మండలం తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. మత్స్యకారులను చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. కృష్ణానది సమీపంలోని ఇళ్లల్లో ప్రజలు, లంక ప్రాంత ప్రజలకు గ్రామ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు అందించాలని తహసీల్దారు సిబ్బందిని ఆదేశించారు.

సొసైటీ చైర్మన్‌గా లక్ష్మణరావు బాధ్యతలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గోపాలకృష్ణ విశాల సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ధూళిపాల లక్ష్మణరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గోపాలకృష్ణ సొసైటీలో యూరియా విక్రయాలను ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు తమ పొలానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తో వచ్చి తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ మీసాల శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో 18వ వార్డు మార్కండేయ బజారులో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో చేనేత కార్మికులతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ సంగేపు బుజ్జిబాబు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పున్న ఉపేంద్ర, పొట్టబత్తిన గంగాధర్, కర్నాటి రమేష్, భారత లక్ష్మీనారాయణ, యాపిల్ శ్రీను, రెబ్బ శ్రీను, సంగేపు వెంకన్న, షేక్ మదార్ పాల్గొన్నారు.

అడ్డగోలుగా మందులు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: అడ్డగోలుగా మందులు విక్రయిస్తే మందుల దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని మెడికల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎ.కృష్ణ హెచ్చరించారు. మంగళవారం ఎ.కొండూరు మండలంలో మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి దుకాణదారులకు పలు సూచనలు చేశారు. వైద్యులు రాసి ఇచ్చిన మందుల చీటీ లేకుండా మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలానే ఎ. కొండూరు మండలం కిడ్నీ ప్రభావిత ప్రాంతం కావడంతో ఇక్కడ మందుల దుకాణదారులు అడ్డగోలుగా నొప్పులకు సంబంధించిన మాత్రలను అమ్మేస్తున్నారని అవి కూడా తన దృష్టికి వచ్చాయన్నారు. మందుల దుకాణాల లైసెన్సులు పొంది ఇంజక్షన్లు చేయడం, సెలైన్లు పెట్టడం వంటివి చేస్తున్నారని, అట్టి వారి లైసెన్సులను రద్దు చేస్తామన్నారు.

అందుబాటులోకి న్యూ నిస్సాన్ మాగ్నైట్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నిస్సాన్ మోటార్ కొత్త నిస్సాన్ మాగ్నైట్ కోసం పది సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళికను ప్రారంభించిందని నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరాబ్ వాట్సా తెలిపారు. నగరంలోని నిస్సాన్ షోరూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇందులో నిస్సాన్ కస్టమర్లకు స్థిరమైన భవిష్యత్తును విలువ, నమ్మకం మరియు లక్ష్యంగా ఉన్న సేవను కలిగి ఉంటుందన్నారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్‌ను సైతం ప్రారంభించినట్టు చెప్పారు. నిస్సాన్ యొక్క పది సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళికతో, కస్టమర్లు పది సంవత్సరాల వరకు పూర్తి మనశ్శాంతిని పొందవచ్చు అని, సమగ్ర కవరేజ్ ఏ నిస్సాన్ అధికారం కలిగిన సేవా వర్క్‌షాప్‌లలో దేశవ్యాప్తంగా నగదు రహిత మరమ్మతులను అందిస్తుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం జాతీయ రహదారి బుడమేరు వంతెనపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందింది. విజయవాడ నుండి ఇబ్రహీంపట్నం వైపు వస్తున్న బైక్‌ను వెనక నుండి లారీ ఢీకొట్టి ద్విచక్ర వాహనం పైకి బూడిద ట్యాంకర్ దూసుకెళ్లిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొండపల్లి ఏబీఎం పేటకు చెందిన మహిళ పరగటి విజయమ్మ (40) మృతిచెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం, కాసరనేనివారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి సానుభూతిపరులు జడా కృపారావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పెనమలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి అందించిన పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబసభ్యులకు మంగళవారం వైసిపి నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో బాకీ బాబు, లంకె రాజ్ కమల్, అంబడిపూడి డేవిడ్, జడా రవి బాబు, గ్రామ పార్టీ నాయకులు బోరుగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ధర్మకర్తల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ ధర్మకర్తల మండల నియామకానికి ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం ధర్మకర్తల మండలి నియామకాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల లోపు దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించిన ప్రొఫార్మా ప్రకారం ఎవరైనా ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంకా సమాచారం కావలసినవారు వేణుగోపాలస్వామి దేవాలయం సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం చిలకలపూడిలోని అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో అనాథ మహిళ కుమారి మంగళవారం మృతి చెందారు. ఆమెకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు. అనాత శవానికి ముదిగొండ శాస్త్రి తలకొరివి పెట్టారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ మహిళా విభాగం కన్వీనర్, వద్ధాశ్రమం నిర్వాహకురాలు కరెడ్ల సుశీల, రత్నాకర్ రావు, పాల్గొన్నారు.

అల్బెండజోల్‌తో నులిపురుగుల నివారణ

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ
- విద్యార్థులకు మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : అల్బెండజోల్ మాత్రలతో పిల్లలో నులి పురుగులను నివారించవచ్చని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో బాగంగా స్థానిక చిలకల పూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నులి పురుగులు పిల్లలు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపాలకు కారణమవుతాయని అందుకే అల్బెండజోల్ మాత్రను తీసుకోవడం ద్వారా ఆదిలోనే వాటిని నిర్మూలించవచ్చున్నారు. నులిపురుగుల నిర్మూలన ద్వారా పోషకాల లోపం, అలసట, బలహీనత వంటి సమస్యలకు చెక్ పెట్టొచ్చన్నారు. అందువల్ల ఒక సంవత్సరం నిండిన పిల్లల నుంచి 19 సంవత్సరాల వరకు అందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ఠ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రేమ్ చాంద్, కార్యక్రమ రాష్ట్ర ప్రత్యేక పర్యవేక్షకులు డా. మాలిని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సంత రోడ్లో గల శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో 142 మంది విద్యార్థినీ విద్యార్థులకు నులి పురుగుల బిడ్డలను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారాయణ, పీహెచ్సీ ఆరోగ్య సిబ్బంది కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మొవ్వ:** కూచిపూడిలోని సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో విద్యార్థులకు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అమ్మిరెడ్డి అనుపల్లవి నులిపురుగుల నివారణ ట్యాబెట్లు వేశారు. హెల్త్ అసిస్టెంట్ కే రామాంజనేయులు, ఏఎన్ఎం జి సమిత, సి హెచ్ ఓ కే దివ్య, ఆశ వర్కర్ శ్యామల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : పిల్లలు ఆరోగ్యం వంతంగా ఉండాలంటే నులిపురుగుల నివారణ మందులు తప్పక వాడాలని వీరంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అఖిల అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని అంగన్వాడి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ ఆల్బెండజో ట్యాబ్లెట్లు వేశారు. అలాగే కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడంకి, మంటాడు గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ నేరుగా బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : స్వతంత్రపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్వతంత్రపురం ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది నులిపురుగు నివారణ మాత్రలను అందించారు. వైద్యాధికారిని రాణి మాట్లాడుతూ ప్రతి ఆరు నెలకొకసారి పిల్లలు నులు పురుగు నివారణ మాత్రలు వేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. వైద్య శాఖ సిహెచ్ఓ లీల, హెల్త్ అసిస్టెంట్ తారక మస్తాన్, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరు, కాటూరు, చినఓగిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు మంగళవారం నులిపురుగుల నిర్మూలనకు మందులు పంపిణీ చేశారు. చి నఓగిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగ న్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల్లో 8,113 మంది బాల బాలికలకు అల్బెండాజోల్ మందుబిళ్లలు మింగించారు. ఆకునూరు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎం. ఆదినారాయణ పాల్గొని విద్యార్థులకు నులిపు రుగుల నిర్మూలన మందులు పంపిణీచేశారు. పీహెచ్సీ వెద్యాధికారి ఎన్.తేజశ్విని, ఆ రోగ్యవిస్తరణ అధికారి పి. నాగార్జునబాబూరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : మండల పరిధిలోని పురిటిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె విజయరావు ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం లాం కళాశాల, గుంటూరుకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. యూనివర్సిటీ విద్యార్థినిలు గ్రామంలోని అంగనీవాడీ కేంద్రంలో సందర్శించి నులిపురుగులు అవశ్యతను తెలిపారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంటసాల మండల పరిధిలోని తెలుగురావుపాలెంలో సెయింట్ జోసెఫ్ కాన్వెంట్, అంగన్వాడి లలో 185 మంది పిల్లలకు నులిపురుగుల టాబ్లెట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, ఏఎన్ఎం నీలిమ, ఎమ్ఎల్హెచ్ పి కష్ణవేణి, ఆశా వర్కర్ మీనా రాణి పాల్గొన్నారు.



బందరులో మాత్రలు వేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



పమిడిముక్కల మండలంలో మాత్రలు వేస్తున్న దృశ్యం

రైతులకు ఎరువులు అందించాలి : కైలే

ప్రజాశక్తి-పామర్రు : కావలసిన ఎరువులు సరైన సమయంలో దొరకక నిస్సహాయ స్థితిలో నియోజకవర్గ రైతులు ఉన్నారని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు తన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. తాను ఇప్పటికే అధికారులకు రైతుల సమస్యపై మెమోరాండం సమర్పించానని అందుకు తనను అధికారపక్షం తప్పు పట్టి వ్యక్తిగతంగా విమర్శలు చేశారని అన్నారు. నియోజకవర్గంలో యూరియా సమస్యలే లేవన్నారని, మరి తోట్లవల్లూరు, మొవ్వ, పామర్రు మండలంలో రైతులు ఎరువుల కోసం రోడ్లు ఎందుకు ఎక్కుతున్నారని, పిఎసిఎస్ లో ముందు ఎందుకు నిరసన తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. సొసైటీలకి వస్తున్న యురియాని ఆయా గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా క్షణాల్లో మాయం చేసేస్తున్నారని, అన్ని పిఎసిఎస్ ల వద్ద స్టాక్ ను సూచించే విధంగా స్టాక్ బోర్డులను ఏర్పాటుచేసేలా, అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న షాపులలో సోదాలు నిర్వహించి బ్లాక్ మార్కెట్ ను నియంత్రిచేలా చూడాలని అధికారులకు కోరారు.



విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : పేద విద్యార్థులను ఆదుకోవడంలో ఎంతో ఆనందం ఉందని ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని కష్ణాజిల్లా మానవత విద్యా నిధి కోఆర్డినేటర్ పి శ్రీరామ్ అన్నారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సన్ స్టార్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో చైతన్య కళాశాల ఇంటర్ సెకండియర్ విద్యార్థిని కె లక్ష్మీ నిఖితకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ విద్యానిధి కింద రూ 50 లక్షలు రూపాయల మేర నిధులు సేకరిస్తున్నామన్నారు. మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్, మచిలీపట్నం మానవత మహిళా విభాగం కన్వీనర్ కరెడ్ల సుశీల, చిట్టి కుమారి, నాగమణి, రెడ్ క్రాస్ కార్యదర్శి శంకర్నాథ్ మాట్లాడారు.

రైతులందరికీ యూరియా సరఫరా : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో రైతుల కోసం ఇప్పటివరకు4096.35 టన్నుల యూరియా పంపిణీ చేశామని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు మంగళవారం ఆయన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ రైతుల కోసం గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల దుకాణాలకు 4096.35 టన్నుల యూరియా సరఫరా జరిగిందని చెప్పారు. చల్లపల్లి మండలానికి ఇప్పటి వరకు 832.75 టన్నులు, ఘంటసాల మండలానికి 846.1 0 టన్నులు, మోపిదేవి మండలానికి 576.7 టన్నులు, నాగాయలంక మండలానికి 859.6 టన్నులు, కోడూరు మండలానికి 785.00 టన్నులు, అవనిగడ్డ మండలానికి 196.2 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా రైతులకు యూ రియా అవసరమున్న గుర్తించి ఆయా గ్రామాల రైతుల అవసరా లకు తగిన యూరియా సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. యూరియా గురించి రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

పిఎసిఎస్ ఇన్చార్జుల రెండో జాబితా

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు మండలంలో రెండో విడత పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జిలుగా నియమితులైన వారి వివరాలను డివిజన్ డిప్యూటీ రిజిస్టర్ కష్ణ కాంత్ వెల్లడించారు. పామర్రు కు బొమ్మ రెడ్డి నారాయణరెడ్డి, జుజ్జవరంకు జోగి గంటలయ్య, జమి గొల్వే పల్లికి పొట్లూరి సత్యనారాయ, ఎలక ఎ్రరుకు కోడే ఉమామహేశ్వరరావు, పెదమద్దాలికి మాజీ ఎంపీపీ గా సేవలందించిన దేవరపల్లి రామకోటేశ్వరరావు నియ మితులైనట్లు తెలిపారు.

17 ఏళ్లుగా రాష్ట్రస్థాయి ర్యాంకర్లకు ప్రోత్సాహం

- నేడు గుడ్లవల్లేరులో శేషాద్రిరావు స్మారక అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : సాంకేతిక విద్యలో స్టేట్ లెవల్ టాపర్లను ప్రోత్సహిస్తూ గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎమ్. అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల వారు ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రంలోనే ఈ కాలేజీ పాలిటెక్నిక్ విద్యలో ప్రఖ్యాతి గాంచింది. ఈ కళాశాల వ్యవస్థాపకుడు దివంగత వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు పేరిట ఏటా ఇస్తున్న రాష్ట్ర స్థాయి అవార్డులను రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి వారు గుడ్లవల్లేరులో 17ఏళ్లగా నిర్వహిస్తున్నారు. సాంకేతిక విద్యలో తమ సత్తాను ఎంతోమంది విద్యార్థులు చాటుకుంటున్నారు. ఏటా విజేతలు అవార్డులను తీసుకుని ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కాలేజీ వ్యవస్థాపకుడు శేషాద్రిరావు పల్లె ప్రాంతమైన గుడ్లవల్లేరులో విద్యా వ్యాప్తికి ఎనలేని సేవలు అందించారు. ఎల్‌కేజీ నుంచి పీజీల వరకు విద్యా సంస్థలను స్థాపించి కషి చేశారు. ఒక్క పాలిటెక్నిక్ కాలేజీయే గాక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్, వీవీ ఫార్మశీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీలతో పాటు హైస్కూల్‌ను కూడా స్థాపించిన ఘనత శేషాద్రిరావుకే దక్కుతుంది. గ్రామంలో చేసిన విద్యా వ్యాప్తితో విమర్శకుల ప్రశంసలను కూడా అందుకున్నారాయన.

నేడు స్టేట్ అవార్డుల ప్రదానం : గుడ్లవల్లేరులో 17వ వార్షిక వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు స్మారక అవార్డుల ప్రదానోత్సవం బుధవారం జరుగుతుంది. ఏపీ పాలిటెక్నిక్ కళాశాలల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభసాధించిన స్టేట్ టాపర్ గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థి ఆలూరి లలితా కోమలి (99.52), స్టేట్ సెకండ్ టాపర్ నందమూరు వాసవీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థి అంకెం అఖిలాదేవి(98.95)కు శేషాద్రి రావు స్మారక అవార్డులు ప్రదానం చేయనున్నాన్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా సంస్థ కార్యదర్శి జి.వి.వి.సత్యనారాయణ మూర్తి హాజరై విజేతలకు అవార్డులను అందించనున్నారు.



ఉత్తమ విద్యార్థులకు ఏటా అవార్డులు

డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, కళాశాల చైర్మన్

సాంకేతిక విద్యలో తమ ప్రజ్ఞా పాటవాలను కనబరిచిన విజేతలకు ఏటా మా నాన్న గారి పేరిట స్టేట్ అవార్డులు ఇవ్వటం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో మా ప్రాంతంలో ఉత్తమ విద్యార్థులు ఆ అవార్డులు పొందటం గర్వకారణంగా ఉంది. ఈ ప్రోత్సాహం వలన విద్యార్థులు విద్యలో పోటీ పడి చదువుతున్నారు.

యాజమాన్య ప్రోత్సాహంతోనే...

ఎన్.ఎస్.ఎస్.వి రామాంజనేయులు, కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంటార్

కళాశాల యాజమాన్య ప్రోత్సాహం మా విద్యార్థులకు బాగా ఉంది. ఏటా స్టేట్ ర్యాంకులు మా విద్యార్థులు సాధించేందుకు కావలసిన వసతులను మా యాజమాన్యం కల్పిస్తోంది. 2009నుంచే ఈ అవార్డులను స్వర్గీయ వల్లూరుపల్లి శేషాద్రిరావు పేరిట ఇవ్వటంతో మా కళాశాల రాష్ట్ర స్థాయి అవార్డుల పంపిణీకి వేదికగా మారింది.


పోలంపల్లి డ్యామ్‌ను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

పోలంపల్లి డ్యామ్ పట్ల పాలకుల నిర్లక్ష్యం

ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-వత్సవాయి: పోలంపల్లి మునేర్ ప్రాజెక్టు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిందనిఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్రా సూర్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో రాజీవ్ మునేర్ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాలకు చెందిన ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 80 వేలు ఎకరాలు ఈ ఆయకట్టు ద్వారా సాగునీరు అందించవచ్చున్నారు. 2004 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాజీవ్ గాంధీ మునేరి డ్యామ్‌ను జలయజ్ఞం పేరుతో శంకుస్థాపన చేశారన్నారు. కొంతకాలం ఈ పనులు సాగాయని, ప్రభుత్వాలు మారి నిర్లక్ష్యం చేయడంతో పనులు ఆగిపోయాయన్నారు. రైతు సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు తమ్మినేని రాంబాబు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, ఏసుపోగు వెంకటరత్నం, కంచర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటుపల్లి వ్యాగన్ వర్కుషాపులో ముగ్గుల పోటీలు, తిరంగ ఆర్ట్, తిరంగా రాఖీ, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిడబ్ల్యుఎం శ్రీనివాస్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. సుమారు 300 మంది కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డబ్లుపిఓ అనిరుద్, డిప్యూటీ సీఎంఇ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-మైలవరం: కృష్ణాజిల్లా ఫుట్బాల్ అసోసియేషన్, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎల్‌బిఆర్‌సిఈ కళాశాలలో జరుగుతున్న సీనియర్ మెన్ ఫుట్బాల్ పోటీలు ముగిసాయి. ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన ఈ పోటీలలో ఎన్టీఆర్ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించింది. ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్టీఆర్ జిల్లా జట్టు ఈనెల 16, 17 తేదీలలో వైజాగ్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్బాల్ పోటీలలో పాల్గొంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ రాజకుమార్, ఎన్టీఆర్ జిల్లా ఫుట్బాల్ జట్టు కోచ్‌లు పి రవికుమార్, ఎం సాయి కిరణ్, జిల్లా ఫుట్బాల్ సంఘం కోశాధికారి బుజ్జి, కష్ణా జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్, ఏలూరు జిల్లా సెక్రెటరీ పవన్లు పాల్గొన్నారు.



శ్రీనుకు డాక్టరేట్

ప్రజాశక్తి-నందిగామ: చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన రిక్షా కార్మికుడు వేల్పుల నాగయ్య కుమారుడు శ్రీను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సోషల్ విభాగం నుండి మంగళవారం డాక్టరేట్ పొందారు. ఆచార్య సరస్వతి రాజు అయ్యారు పర్యవేక్షణలో పిహెచ్‌డి చేశారు. ఏ స్టడీ ఆన్ మిడ్ డే మీల్ ప్రోగ్రామ్ ఇన్ గవర్నమెంట్ జడ్పి హైస్కూల్ ఇన్ గుంటూరు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై శ్రీను పరిశోధన చేశారు. ఈ సందర్భంగా రీసెర్చ్ ఆచార్య పి సుధాకర్ శ్రీనును అభినందించారు.

సమగ్ర వ్యవసాయ విధానాలపై శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: డాక్టర్ కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో పత్తి, మిరప మరియు మొక్కజొన్న పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రెండవ రోజు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం, డిప్యూటీ డైరెక్టర్ మనోజ్ పూరి గోస్వామి, సస్యరక్షణ అధికారి వి.వీరయ్య చౌదరి, సహాయ సస్య రక్షణ అధికారిని డాక్టర్. టి.ప్రేమ రంజితం, కషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్.కే. అచ్యుత్ రాజు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు



ప్రజాశక్తి-విజయవాడ: స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 15న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే స్వాతంత్ర వేడుకల భద్రత ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు , జిల్లా అధికారులతో ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో ఆయా శాఖల అధికారులు చేయు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్, పోలీసు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, వివిఐపిలు, విఐపిలు, ప్రజలు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు విచ్చేస్తారన్నారని అన్నారు. స్టేడియం పరిసర ప్రాంతాలలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం, పరిసర ప్రాంతాలలో భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం, పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని, పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజి ఐఎస్‌డబ్ల్యూ కె.ఆరిఫ్ హాఫీజ్ , డిసిపిలు కె.జి.వి.సరిత, ఎస్.వి.డి ప్రసాద్ పాల్గొన్నారు.

రంగనాథ్ జయంతి వేడుకలు


విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో...

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక చిత్తరంజన్ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్రవేత్త ఎస్.ఆర్.రంగనాథ్ జయంతి కార్యక్రమం మంగళవారం జరిగింది. ముందుగా రంగనాథ్ చిత్రపటానికి గ్రంథాలయాధికారి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా రంగనాథ్ పుట్టినరోజును భారతదేశంలో జాతీయ లైబ్రేరియన్ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ప్రసాద్, ప్రణీత, డి.మానస, పాఠకులు పాల్గొన్నారు.

ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి అధ్యక్షతన జాతీయ గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాధన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి టిడి జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు పూల విక్రమ్, విజయకుమార్ పాల్గొన్నారు.

తిరువూరు: రంగనాథన్ జయంతి వేడుకలను తిరువూరు గ్రంథాలయంలో నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారిణి కె.పద్మావతి పాల్గొన్నారు.


తిరువూరులో...



ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ

ఐద్వా 61వ డివిజన్ నూతన కమిటీ 13 మందితో ఏర్పడింది. కమిటీ అధ్యక్షులుగా మద్దాల శివమ్మ, కార్యదర్శిగా చింతల అరుణ, సహాయ కార్యదర్శిగా గంట మల్లేశ్వరి, బాపట్ల పండమ్మ, ఉపాధ్యక్షులుగా రెడ్డిపల్లి శివపార్వతిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి జి. ఝాన్సీ , సహాయ కార్యదర్శి జి. సుజాత మాట్లాడుతూ ఐద్వా మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని అన్నారు. మహిళల హక్కుల కోసం మహిళా సంఘంగా పోరాడి అనేక చట్టాలు సాధించుకున్నామని అన్నారు. నేటి ప్రభుత్వాలు మహిళల్ని ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని, నిజమైన మహిళా సాధికారత దిశగా ప్రయత్నించడం లేదని అన్నారు. మహిళలకు సరైన అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో ముందుంటారని, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.

ప్రజా ఉద్యమాల నిర్మాణంతోనే ఏచూరికి నివాళి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: సెంట్రల్ నియోజకవర్గంలోని సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్ వద్ద సిపిఎం అగ్రనాయకులు సీతారాం ఏచూరి సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఏచూరి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సత్యనారాయణపురం కార్యదర్శి ఎం.మురళీకృష్ణ అధ్యక్షత జరిగిన సభలో బాబూరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు, కార్మిక, విద్యార్థి ఉద్యమాలు మరింత సంఘటితం చేయడమే ఏచూరీకి అర్పించే నిజమైన నివాళి అన్నారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారన్నారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి నాయకునిగా, అధ్యక్షునిగా ఎన్నికై ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో ముందు భాగాన నిలిచారని అన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజా ఉద్యమాలకు నేతత్వం వహించారన్నారు. భారతదేశంలో లౌకిక వాదాన్ని నిలబెట్టుకోవాలని గట్టిగా విశ్వసించి నిలబడిన మహా నేత అని పేర్కొన్నారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సలిపిన దీరోదాత్తుడు అని కొనియాడారు. భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను, ప్రజాస్వామ్యాన్ని లౌకికత్వాన్ని పరిరక్షించడానికి సైదాంతిక పోరాటం సాగించారన్నారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, లౌకిక శక్తులను కూడబెట్టడంలో విశేష కృషి సలిపారని చెప్పారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దేశంలో బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే సెక్యులర్ పార్టీలన్నిటినీ ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు కృషి చేశారని అన్నారు. దేశంలో మతసామరస్యాన్ని నిలబెట్టేందుకు అవిరళ కృషి చేశారని అన్నారు. దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు ఉద్యమ లక్ష్యాలను నేటి తరానికి అందించే కృషిలో సీతారాం పాత్ర అమోఘమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్.కె.పీర్‌సాహెబ్, డి.స్టీఫెన్ బాబు, వై.సుబ్బారావు, నాయకులు ఎంవి రమణ, జి.వెంకటేశ్వరరావు, స్థానిక పెద్దలు డి.రమేష్, రాంబాబు, శ్రీను, సైదులు, రాజాలు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు బాబూరావు తదితరులు